**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.18-12-2019న బుధవారం ఉదయం గం.11-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/79- కౌన్సిల్ వారి తీర్మానము నెం.3/76, తేది. 17-12-2019 గల కౌన్సిల్ తీర్మానము నందు 40 గ్రామ పంచాయితీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీనం చేసి మహా బెజవాడ నగరపాలక సంస్థ గా చేయుటకు కౌన్సిల్ వారు ఆమోదించినారు. 40 గ్రామ పంచాయితీలకు గాను ఈ దిగువ చూపబడిన 33 పంచాయతీల ప్రత్యేక అధికారులు విజయవాడ నగరపాలక సంస్థలో విలీనము చేయుటకు గాను తీర్మానముల ద్వారా వారి ఆమోదమును తెలియజేసినారు.

**1.విజయవాడ రూరల్ మండల పరిధిలోని 13 గ్రామములు** –

1) గొల్లపూడి, 2) రాయనపాడు 3) జక్కంపూడి, 4) కొత్తూరు (హాంలెట్) తాడేపల్లి, పైడూరిపాడు, పేమవరం షాబాద్ 5) అంబాపురం 6) ఫిర్యాదినైనవరం 7) పాతపాడు 8) నున్న 9) రామవరప్పాడు, 10) ప్రసాదంపాడు, 11) ఎనికేపాడు 12) నిడమానూరు (హాంలెట్) దోనె ఆత్కూరు 13) గూడవల్లి.

**2. పెనమలూరు మండల పరిధిలోని 4 గ్రామములు :**

1) కానూరు, 2) యనమలకుదురు, 3) తాడిగడప, 4) పోరంకి.

3. **కంకిపాడు మండల పరిధిలోని 4 గ్రామములు**:

1) ఈడ్పుగల్లు 2) పునాదిపాడు 3) ఉప్పులూరు 4) వేల్పూరు.

**4. గన్నవరం మండల పరిధిలోని 12 గ్రామములు :**

1) కేసరపల్లి (హాంలెట్) వెంకటనరసింహపురం 2) అజ్జంపూడి 3) బుద్ధవరం, 4) అల్లాపురం, 5) చిన్నఅవుటుపల్లి, 6) గన్నవరం, 7) బీబీగూడెం (బాహు బలెంద్ర గూడెం) 8) పురుషోత్తపట్నం 9) జక్కుల నెక్కలం 10) సావరిగూడెం, 11)ముస్తాబాదా (హాంలెట్) పెదురు పావులూరు 12) సూరంపల్లి (హాంలెట్) రామచంద్రాపురం.

**5. విజయవాడ అర్బన్ మండల పరిధిలోని 1 గ్రామము :**

విద్యాధరపురం పార్ట్ -- గతములో విజయవాడ మున్సిపాలిటీ నందు విద్యాధరపురం గ్రామము నందు కొంత భాగము మాత్రమే విలీనము కాగా మిగిలిన విద్యాధరపురం భాగము

ఏ పంచాయతీ పరిధిలోనికి రానందున, మరియు అందులో జన జీవనము లేనందున, ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిపాలనా పరిధి లోనికి రానందున విద్యాధరపురం మిగిలిన భాగమును విలీనము చేసుకొనుటకు ప్రతిపాదించటమైనది.

పైన ప్రతిపాదించిన విధముగా 33 గ్రామములను మరియు విద్యాధరపురం పార్ట్ విలీనము చేయుట వలన కమ్యూనిటీ ప్రాజెక్టులయినటువంటి హౌసింగ్, వాటర్ సప్లయి, సీవేజ్ ట్రీట్ మెంటు ప్లాంట్లు, సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్, పార్కులు, అర్బన్ ఫారెస్ట్రీ / గ్రీన్ స్పేస్ వంటివి అభివృద్ధి చేయుటకు అవసరమైన స్థలములు విజయవాడ నగరపాలక సంస్థకు లభ్యమగుటయే కాక ఆయా గ్రామ పంచాయతీలు ప్రణాళికాబద్ధము గా అభివృద్ధి చేయుటకు అవకాశము ఉన్నందున, పైన పేర్కొనబడిన విధముగా గ్రామ పంచాయితీలను విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనము చేసి మహా బెజవాడ నగరపాలక సంస్థగా చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచు వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(G2-13856/81)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

| | |
|---|---|
| నుండి: | **టు**: |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ. | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టర్, |
| విజయవాడ. | కృష్ణా. |

తేది.18-12-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.18-12-2019 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.18-12-2019 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/79 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.